ప్రజాశక్తి
గురువారం 18 జనవరి 2024 5
అనంతపురం

ఎస్‌కెయు విసి కె.హుస్సేన్‌రెడ్డి

జెఎన్‌టియు విసి జివిఆర్.శ్రీనివాసరావు

ఎస్‌కెయు, జెఎన్‌టియుకు
నూతన విసిల నియామకం

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం జెఎన్‌టియుకు నూతన విసిలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. అనంతపురం శ్రీకష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఎస్‌కెయు కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు కె.హుస్సేన్ రెడ్డి, అనంతపురం జెఎన్‌టియు నూతన ఉపకులపతిగా విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు జివిఆర్.శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుధవారం నాడు ఉత్తర్వులు వెలువరించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి జె.శ్యామలారావు జీవో 6, 8 ద్వారా ద్వారా ఉత్తర్వులు జారీచేశారు. గత నెలలో ఎస్‌కెయు ఉపకులపతి మాచిరెడ్డి రామకృష్ణరెడ్డి పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఉపకులపతిగా యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సుధాకర్ కొనసాగుతున్నారు. సెర్చ్ కమిటీ ప్రతిపాదన మేరకు ఎస్‌కెయు కెమిస్ట్రీ విభాగం సీనియర్ ఆచార్యులు కె.హుస్సేన్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉపకులపతిగా నియమించింది. ఇక జెఎన్‌టియుకు సంబంధించి విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు జివిఆర్.శ్రీనివాసరావు నియమితులు అయ్యారు. ఇప్పటి వరకు ఉన్న ఆచార్య రంగజనార్ధన పదవీకాలం బుధవారంతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ ఉపకులపతిగా జివిఆర్.శ్రీనివాసరావును నియమించింది.

పట్టు గూళ్లు రాక నిర్మానుష్యంగా ఉన్న హిందూపురం మార్కెట్

ఇన్సెంటివ్‌ల విడుదల, ఎన్నికల హామీల అమలు కోసం పట్టు రైతులు మరోసారి ఆందోళనబాట పట్టారు. 2019 నుంచి ఇప్పటి వరకు పట్టు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ ఇప్పటి వరకు విడుదల చేయలేదు. ఇన్సెంటీవ్(ప్రోత్సాహం) విడుదల చేయాలని పదుల సార్లు ప్రభుత్వ పెద్దలను రైతులు కలిసినా ప్రయోజనం దక్కలేదు. ఇప్పటికే పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేక పోవడంతో బుధవారం నుంచి మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా పట్టుగూళ్ల మార్కెట్లను బంద్ చేసి పట్టు రైతులు ఆందోళన బాట పట్టారు.

హామీలు అమలయ్యే(పే)ట్టు..!

- పట్టు రైతుల ఆందోళనబాట
- రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్లు బంద్
- ఇన్సెంటివ్‌లు విడుదల చేయాలని డిమాండ్
- రూ.66 కోట్లు పెండింగ్

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ, మొక్కజొన్న ప్రధాన పంటలు. వీటికి ప్రత్యామ్నాయంగా పట్టును సాగు చేస్తూ రైతులు జీవనోపాధి పొందుతున్నారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఎక్కువగా పట్టు సాగు ఉంది. గతకొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పట్టుకు ప్రోత్సాహం తగ్గింది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో తాము అధికారంలో వచ్చిన వెంటనే పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టు రైతులను పట్టించుకోలేదు. పట్టురైతులకు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన ఇన్సెంటివ్ 2019 నుంచి ఇప్పటికీ రాలేదంటే వీరిపై ప్రభుత్వానికి ఏ పాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇన్సెంటివ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతులు బుధవారం నుంచి పట్టుగూళ్ల మార్కెట్‌ను బంద్ చేసి నిరవధిక దీక్షలు చేపట్టారు. వీరికి రీలర్లు సైతం మద్దతుగా నిలుస్తున్నారు.

హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌కు ప్రతి రోజూ 12 నుంచి 15 టన్నుల పట్టుగూళ్లు వస్తుంటాయి. రోజుకు రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు లావాదేవీలు జరుగుతుంటాయి. పట్టుకు ప్రభుత్వం ప్రోత్సహకంగా సిబికి రూ.10, బైవోల్టీన్‌కు రూ.50 అందిస్తుంది. తెలంగాణలో బైవోల్టీన్‌కు రూ.75 ప్రోత్సహకంగా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ఇస్తున్నది తక్కువ అయినా దానిని కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. రీలర్లుకు ఒక కిలో పట్టుదారం తయారు చేసి విక్రయిస్తే దానికి ప్రోత్సాహకం కింద రూ.130 ఇస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మల్టీయన్ రీలర్లకు కిలోకు రూ.130 నుంచి 200, చర్కా రీలర్లకు రూ.35 నుంచి రూ.100కు పెంచి ఇవ్వాల్సి ఉంది. ఈ హామీ కూడా అమలుకావడం లేదు. రీలింగ్ యూనిట్లు, ట్విస్టింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి రాయితీ రుణాలు, సోలార్ సిస్టమ్ ద్వారా యూనిట్లకు బాయిలర్, యూనిట్లకు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు, రీలర్లు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

రూ.66 కోట్ల మేర నిలిచిన ఇన్సెంటీవ్‌లు

రాష్ట్ర వ్యాప్తంగా ఏడు పట్టు గూళ్ల మార్కెట్‌లు ఉన్నాయి. ఇందులో హిందూపురం, పలమనేరు మార్కెట్‌లు పెద్దవి. వీటితో ఆపటు కదిరి, ధర్మవరం, చిత్తూరు జిల్లాలో కుప్పం, మదనపల్లి మార్కెట్‌లు ఉన్నాయి. ఈ మార్కెట్‌లో పట్టు గూళ్లు విక్రయించిన పట్టు రైతులకు ఒక కిలో బైవోల్టీన్‌కు రూ.50, సిబికు రూ.10 ఇన్సెంటీవ్ ఇవ్వాల్సి ఉంది. దీంతో పాటు రీలర్లకు ఒక కేజి దారం తీసి విక్రయిస్తే వారికి రూ.150 ఇన్సెంటీవ్ ఇవ్వాలి. ప్రభుత్వం పట్టు రైతులకు ఇవ్వాల్సిన ఈ ప్రోత్సహకాలు 2019 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు విడుదల చేయలేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక్క హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్‌లోనే రూ.20కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.66 కోట్లు పట్టు రైతులు, రీలర్లకు ఇన్సెంటీవ్ రావాల్సి ఉంది. గతంలో పట్టు రైతులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను కూడా ఈ ప్రభుత్వం నిలిపేసింది.

మార్కెట్ ముందు దీక్ష చేస్తున్న పట్టు రైతు సంఘం నాయకులు, రైతులు

సమస్యలు పరిష్కరించే వరకు బంద్

పట్టు రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ ప్రభుత్వం పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఇప్పటి వరకు బకాయి ఉన్న ప్రోత్సహకాలు, రైతులకు అవసరమైన పరికారాలు, క్రిమి సంహారాక మందులు, షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు అందిస్తున్న ప్రోత్సహాకాలను పెంచాలి. లేని పక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం.

బడా సుబ్బిరెడ్డి,
పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు.

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

శింగనమల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ

బాబు ష్యూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని శింగనమల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ ప్రజలకు పిలుపునిచ్చారు. 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి మండల పరిధిలోని మడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే సిఎం జగన్ ప్రజావేదిక కూల్చివేతతో పాలనను ప్రారంభించారని విమర్శించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృ ద్ధిని పక్కన పెట్టి కేవలం ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దౌర్జన్యాలు పెరిగిపోయయని, శాంతి భద్రతలు క్షీణించాయని, మహిళలు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు సిఎం అవడంతోనే నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట శివారెడ్డి, రామమునిరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రాజు, బ్రహ్మయ్య, గోపాల్‌రెడ్డి, ఎల్కే గోపాల్‌రెడ్డి, వెంకటనాయుడు, రామచంద్రనాయుడు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఆకలి కేకలు పట్టవా..?

- ముఖ్యమంత్రిని ప్రశ్నించిన అంగన్‌వాడీలు
- కలెక్టరేట్ వద్ద వంటా వార్పుతో నిరసన

అనంతపురం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై భోజనాలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న తమ ఆకలి కష్టాలు పట్టవా అంటూ అంగన్‌వాడీలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 37వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా వినూత్న రీతిలో నిరసనలు కొనసాగాయి. అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 24 గంటల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వీడి తమకు న్యాయం చేయాలంటూ అంగన్‌వాడీ కార్మికులు దీక్షా శిబిరం వద్ద రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. భగభగ మండే ఎండ వేడిమిలో రోడ్డుపైనే బైటాయించి భోజనం తిని నిరసనలు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన దీక్షా శిబిరానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ హాజరై మాట్లాడారు. ఆరుసార్లు చర్చలు జరిగినా జీతాలు పెంచబోమని ప్రభుత్వం మొండి వైఖరి అనుసరించడం అన్యాయంగా ఉందన్నారు. పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామన్నారు. అవసరమైతే ప్రాణత్యాగాలకైనా వెనకాడబోమని, తాడోపేడో తేల్చుకోవడానికి అంగన్వాడీలు ఛలో రాజధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీక్షలకు మద్దతుగా రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ చేపట్టి ప్రతి గ్రామం నుంచి ఆ గ్రామస్తుల సంతకాలతో రాష్ట్ర రాజధానికి రావాలని తెలియజేశారు.

సోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోండి

అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపట్టిన నేపథ్యంలో సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలు తొలగిస్తామంటూ షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ కార్మికులు అనంతపురం సిడిపిఒ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. షోకాజ్ నోటీసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ప్రజా మద్దతుతో తమ ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జయ భారతి, జమున, అరుణ, షాహీనా, మహబూన్నీ, సిఐటియు నాయకులు వెంకటనారాయణ, రామాంజనేయులు, గోపాల్, శివకుమార్, ఆజాం బాషా, ఆదినారాయణ, లింగారెడ్డి పాల్గొన్నారు.

టిడిపితోనే సామాజిక న్యాయం

- కాలవ శ్రీనివాసులు, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి
- అనంతలో జయహో బీసీ సదస్సు

ప్రభాకర్ చౌదరికి గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సామాజిక న్యాయం టిడిపి తోనే సాధ్యమవుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. అనంతపురంలోని 5వ రోడ్డులో జయహో బీసీ సదస్సును బుధవారం నిర్వహించారు. నగర బీసీ అధ్యక్షులు సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల వ్యతిరేక పాలన నడుస్తోందన్నారు. 76 మంది బీసీలను వైసిపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. అక్రమ కేసులు అరాచక పాలన తప్ప వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. విధ్వంశకర పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల పార్టీ టిడిపిని అధికారంలోకి తెచ్చి చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే కులమతాలకు అతీతమన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో సామాజిక సమతుల్యత లోపించిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో అనంతపురం అభివద్ధి చెందిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అంతా తానే చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆరు నెలల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తీసుకొస్తామని, డంపు యార్డు తొలగిస్తామని హామీ ఇచ్చిన అనంత ఐదేళ్ల కాలంలో ఏమి చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలార్ బాషా, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళి, దలవాయి వెంకటనారాయణ, డిస్కో బాబు, బుల్లె శివ బాల, ఆవుల కష్ణయ్య పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

అనంతపురం లక్ష్మీనగర్‌కు చెందిన 200 మంది ముస్లిం మైనారిటీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైకుంఠం ప్రభాకర్ చౌదరి వారికి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో అందరికీ సముచిత న్యాయం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న పాల్గొన్నారు.

'నీళ్లు'నమిలిన అధికారులు..!

- తాగునీటిపై జెడ్పీలో వాడీవేడి చర్చ
- ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని సరెండర్ చేయాలని డిమాండ్

జెడ్పీ సమావేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తాగునీటి బిల్లుల విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటూ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆరోపించారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాగునీటిపై జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వాడీవేడిగా చర్చ నడిచింది. అనేక వాయిదాల అనంతరం బుధవారం నాడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిదారెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశరెడ్డి, సిఇఒ వైఖోము నిదియా తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ తాగునీటిపై మొదట చర్చ ప్రారంభమైంది. ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలో వివిధ తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ కాంట్రాక్టు గడువులు ముగిశాయని తెలిపారు. సప్లిమెంటరీ కాంట్రాక్టు గడువు పెంపును సస్పెండ్ అయిన సిఇఒ చేత సంతకాలు చేసుకుని కొన్నింటినీ పొడిగించారని తెలిపారు. మరికొన్నింటి మాత్రం పొడిగించలేదని అన్నారు. ఈ రకంగా ఎందుకు చేసారో చెప్పాలని అధికారులను సభ్యులు ప్రశ్నించారు. బిల్లుల విషయంలోనూ సీనియారిటీ ప్రాతిపదిక ఏదీ లేకుండా ఉందన్నారు. అధికారులు తమ ఇష్ట ప్రకారం బిల్లులు చేస్తున్నారని మండిపడ్డారు. యల్లనూరు జడ్పిటిసి మాట్లాడుతూ తమకు సంబంధించి రెండు సంవత్సరాల క్రితం చేసిన పనులకు బిల్లులు అవలేదని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు శంకరనారాయణ, అనంత వెంకటరామరెడ్డి, సిద్ధారెడ్డి

కొన్నింటికి మాత్రం ఆరు మాసాల బిల్లులు వచ్చేయని తెలిపారు. ఈ రకంగా ఎందుకు జరుగుతుందో అధికారులు చెప్పాలని నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్‌డబ్లుఎస్ ఎస్ఇని సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ ఈ విషయాలపై విచారణ చేపట్టి తప్పుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా బడ్జెట్ ఉన్న మేరకు ప్రాధాన్యత క్రమంలో బిల్లులు చెల్లిస్తామని సభ్యులకు చెప్పారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు నుంచి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులు నిధులు రావాల్సిన ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు. పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు ఈసారి నీళ్లు వదలి ఉంటే బాగుండేదని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కనీసం భూగర్భజలాలు అయినా పెరిగి ఉండేవని తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద 13 గ్రామాలకు తాగునీటిని అందించేందుకు రూ.2.90 కోట్ల టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. వెంటనే పిలిచే విధంగా ఆర్‌డబ్లుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచిచారు. 122 గ్రామాలకు తాగునీటిని అందించేందుకు పార్ట్ ఎ, పార్టు బి కింద పిలవాల్సిన టెండర్లు ఇంకా పిలువలేదని, వెంటనే పిలిచి పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని అధికారులను కోరారు. కదిరి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 2590 మంది రైతులకు సంబంధించి 3600 ఎకరాలు అసైన్డు భూమికి పట్టాలివ్వాల్సి ఉందన్నారు. జెసి, ఆర్డీవోల వద్ద ఈ ఫైల్ పెండింగులో ఉందన్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయి. నోటిఫికేషన్ వస్తే భూ పంపిణీ చేయడానికి వీలుండదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం అసైన్డు భూముల పంపిణీ ఫైల్‌ను క్లియర్ చేయాలని కోరారు. 90 రోజుల్లోపు జరగాల్సిన జెడ్పీ సర్వసభ్య సమావేశం 130 రోజుల తరువాత నిర్వహించడాన్ని ఆగళి జడ్పిటిసి తప్పుబట్టారు. సమావేశం నిర్వహించకపోతే తమ సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని నిలదీశారు. ఇంకా పలువురు సభ్యులు వారి ప్రాంత సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.

ఇళ్లపట్టాల పంపిణీని వేగవంతం చేయండి : ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బుధవారం అనంతపురం నగరంలో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో అందిన అర్జీలపై సచివాలయాల వారీగా సమస్యలు ఏ మేరకు పరిష్కారమయ్యాయో అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల పట్టాల విషయంలో అలసత్వం వహించవద్దని, ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ సమస్యలు ఉండకూడదన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, పోల్స్ షిఫ్టింగ్ విషయంలోనూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు, తదితరులు

అంబేద్కర్‌కు నివాళి

రాయదుర్గం : విజయవాడలో ఈ నెల 19వ తేదీ 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో భాగంగా బుధవా రం పట్టణంలోని 19వ వార్డు మొలకల్మూర్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కమిషనర్ వి.దివాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్లు వలిబాషా, శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు శారద, పద్మజ, గోవిందరాజులు, వన్నూరప్ప, శ్రీలక్ష్మి, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యులు నజీర్, శ్రీనివాసులు, వైసిపి పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకులు పొరాలు శివ, రామాంజనేయులు, కృష్ణమూర్తి, నిజాముద్దీన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న సురేష్

మండల తెలుగు యువత అధ్యక్షుడిగా సురేష్

శింగనమల : మండల తెలుగు యువత అధ్యక్షుడిగా కాయల సురేష్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం అనంతపురం నగరంలోని టిడిపి కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్ సురేష్‌కు నియామక పత్రం అందజేశారు. జగన్నాథ్‌రెడ్డి, సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా చేర్పించాలన్నారు. ఓటర్లను చైతన్యవంతం చేసి టిడిపి విజయం కోసం సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, బెస్త నారాయణస్వామి, మల్లికార్జున, దండు సతీష్, దండు ప్రకాష్, ముని, బాబావలి, మహ్మద్ పాల్గొన్నారు.

జెఎన్‌టియులో బోధన సిబ్బంది బదిలీ

అనంతపురం : ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన ఆదేశాల మేరకు అనంతపురం జేఎన్టీయూ పరిధిలో ముగ్గురు బోధనా సిబ్బందిని బదిలీ చేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎస్.వసుంధరను అనంతపురం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. కలికిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎస్.నసీరాను కలికిరి ఇంజినీరింగ్ కళాశాల విభాగాధిపతిగా నియమించారు. కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బి.లలితను అనంతపురం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు.

కసాపురం దేవస్థానం ఇఒగా విద్యాసాగర్‌బాబు

గుంతకల్లు : మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిషనర్, కార్యనిర్వహణ అధికారిగా కెవి.విద్యా సాగర్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్‌ఛార్జి ఇఒగా విధులు నిర్వహిస్తున్న పి.గురుప్రసాద్ కర్నూలు ఎండో మెంట్ శాఖలోని తన స్థానానికి వెళ్లారు. నూతనం గా బాధ్యతలు చేపట్టిన ఇఒకు ఆలయ అధికారులు, వేదపండితులు, అర్చకులు గౌరవంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఇఒ బాధ్యతలు చేపట్టారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఇఒ తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర' క్రికెట్ పోటీల విజేత కోమటికుంట్ల

పుట్లూరు : స్థానిక జడ్పి హైస్కూల్‌లో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర' మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. బుధవారం జరిగిన ఫైనల్ పోటీలో కుమ్మనమల సచివాలయం, కోమటికుంట్ల సచివాలయం జట్లు తలపడగా కోమటికుంట్ల విజయం సాధించింది. ముందుగా కోమటికుంట్ల జట్టు 10 ఓవర్లలో 101 పరుగులు చేయగా కుమ్మనమల జట్టు నిర్ణీత ఓవర్లలో 86 పరుగులకే పరిమి తమైంది. కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, డిటి మల్లేష్ ప్రసాద్, ఆర్ఐ, విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల జోలికొస్తే సహించబోం

రాయదుర్గం : దళితుల జోలికొస్తే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్ హెచ్చరించారు. పట్టణంలోని ఆర్‌అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామంలో వైసిపి దళిత విభాగం నాయకుడు రామాంజనేయులుపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై 24 గంటల్లో బహిరంగ ప్రకటన చేయాలని అధికార పార్టీ నాయకులను నిలదీశారు. రామాంజనేయులుకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామన్నారు. సమావేశం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్నప్ప, నియోజకవర్గ అధ్యక్షులు వన్నూరుస్వామి, ఉపాధ్యక్షులు గోవిందు, మండల అధ్యక్షుడు వన్నూరుస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుఫ్, తిప్పేస్వామి, కోటి, రాము, చిరంజీవి పాల్గొన్నారు.

సిడిపిఒ కార్యాలయాల ముట్టడి..

షోకాజ్ నోటీసులకు అంగన్వాడీల సమాధానం

సమ్మెలో భాగంగా 37వ రోజైన బుధవారం అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయాలను ముట్టడించారు. అధికారులు తమకు ఇచ్చిన షోకాజు నోటీసులకు సమాధాన పత్రాలు అందజేశారు. గుత్తి శిబిరంలో మట్టి తింటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-రాయదుర్గం

అంగన్వాడీ సిబ్బంది స్థానిక వినాయక కూడలి నుంచి ర్యాలీగా సిడిపిఒ కార్యాలయం చేరుకుని అక్కడ బైఠాయించారు. ఐసిడిఎస్ అధికారులు జారీ చేసిన షోకాజు నోటీసులకు ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు, సహాయకులు సమాధాన పత్రాలను కార్యాలయ సిబ్బందికి అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాయదుర్గం, గుమ్మఘట్ట, డి.హీరేహాల్ మండల నాయకులు రాధా, మేరీ, గోవిందమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ నాయకత్వం వహించారు. ర్యాలీలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 185 మంది కార్యకర్తలు, 160 మంది ఆయాలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

నార్పల : యల్లనూరు, పుట్లూరు, నార్పల మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మినీ అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం చేరుకున్నారు. షోకాజు నోటీసులకు సంబంధించి సిడిపిఒకి సమాధాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు డొక్కా శ్రీదేవి, విజయలక్ష్మి, జయలలిత, రామాంజనమ్మ, రేణుక, సుధామణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉరవకొండ : సమ్మెలో భాగంగా ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెళుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన అంగన్వాడీ సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ కార్యాలయం చేరుకొని జిఒ-2 రద్దు చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీలకు వీరికి సిపిఎం, సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. అలాగే పోలీస్‌స్టేషన్ వెళ్లి అంగన్వాడీలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకోపోవడం పై అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు విజయ, అరుణ కాంతమ్మ, దుర్గాదేవి, రంగమ్మ, శ్వేతనాగు, సరోజమ్మ, బ్యులా, ధనలక్ష్మి, జ్యోతి, రామంజినమ్మ, లోకమ్మ, నాగమణి, శివశ్రీ, సువర్ణమ్మ, శశికళ, లక్ష్మీదేవి, కృష్ణవేణి పాల్గొన్నారు.

గుత్తిలో మట్టి తిని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

ఉరవకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

గుత్తి : సమ్మెలో భాగంగా అంగన్వాడీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించారు. షోకాజ్ నోటీసులకు సంబంధించి సమాధాన లేఖలను ఎసిడిపిఒ అగిశం నాగమణికి అందజేశారు. అంతకుముందు శిబిరంలో మట్టి తింటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కసాపురం రమేష్, నాయకుడు సాకే నాగరాజు, మండల కార్యదర్శి వి.నిర్మల, కమిటీ సభ్యుడు సి.రమేష్, రైతు సంఘం నాయకుడు బి.రామకృష్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు నాయకురాళ్లు గంగాదేవి, రేష్మ, సెక్టార్ నాయకురాళ్లు కళ్యాణి, పార్వతి, శారద, గంగ, బావమ్మ, శోభారాణి, నాగరత్న పాల్గొన్నారు.

పామిడి : మండలం నుంచి వంద మంది అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ గుత్తి సిడిపిఒ కార్యాలయానికి తరలి వెళ్లారు. వేతనం పెంచే వరకూ సమ్మె విరమించ బోమని, జిఒ-2 రద్దు చేయాలని, ఎస్మా నోటీసులకు సంజాయిషీ ఇచ్చారు. పామిడి సెక్టార్ లీడర్ జయంతి మాట్లాడుతూ డిమాండ్స్ నెరవేర్చే వరకూ నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు జెఎల్.నారాయణమ్మ, భారతి, జ్యోతి, మహాలక్ష్మి, యశోద, అనిత, సేకున్‌బి, సోఫియా, రజియా, రెహనా, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

రాయదుర్గం సిడిపిఒ కార్యాలయంలో బైఠాయించిన అంగన్వాడీలు

నార్పలలో నిరసన ర్యాలీ

నేరాలు ఘోరాలు

కంటైనర్ బైక్‌ను ఢీకొని వ్యక్తి మృతి

పామిడి : కంటైనర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మండల పరిధిలోని జి.కొట్టాల గ్రామానికి చెందిన కల్లమడి తిరుపాలు(57) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. తిరుపాలు బుధవారం ద్విచక్ర వాహనంపై గుత్తి మండలం మాముడూరు గ్రామం వెళ్లి తిరిగి స్వగ్రామం బయల్దేరాడు. సాయంత్రం ఎన్‌హెచ్-44పై వై జంక్షన్ వద్ద గుత్తి వైపు నుంచి వస్తూ పామిడి పట్టణం వైపు దాటుతుండగా వెనుక వైపు నుంచి అతి వేగంగా వచ్చిన లారీ కంటైనర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ వాహనంతో సహా ఉడాయించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఉడాయించిన లారీని పోలీసులు ఎగువపల్లి గ్రామం వద్ద పట్టుకున్నారు. తిరుపాలుకు భార్య అరుణమ్మ, కుమారుడు నాగార్జున ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు..

గుత్తి : పట్టణంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. మండల పరిధిలోని బేతాపల్లి గ్రామానికి చెందిన ఓబుళనాయుడు అలియాస్ చిన్నోడు (42), మాజీ ఎంపీటీసీ రామచంద్ర తురకపల్లి గ్రామంలో జరిగిన దేవరకు వెళ్లారు. ద్విచక్రవాహనంపై స్వగ్రామం బయల్దేరి వెళ్తుండగా పట్టణం లోని విరూపాక్ష కన్వెన్షన్ హాల్ ఎదురుగా అనంతపురం వైపు వెళ్తున్న ఎపిఎస్‌ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓబుళనాయుడు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడ్డ రామచంద్రను స్థానిక ఓ ప్రయివేట్ ఆసుపత్రికి, అక్కడి నుంచి అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైలు కిందపడి ఆత్మహత్య

గుత్తి : మండల పరిధిలోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీఆర్పీ ఎస్ఐ నాగప్ప, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపిన వివరాలు.. గుత్తి ఆర్‌ఎస్‌లో యూనియన్ బ్యాంక్ ఎదురుగా హోటల్ నిర్వహిస్తున్న రంగనాయకులు కుమారుడు ఎన్.శివాజీ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మద్యానికి బానిసైన అతడు తరచూ భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో భార్య ఇద్దరు కుమార్తెలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన శివాజీ తురకపల్లి రైల్వే స్టేషన్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కోడిపందెం జూదరులు అరెస్ట్

శింగనమల : మండల పరిధిలోని ఆకులేడు గ్రామ శివారులో కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడులు చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. వారి నుంచి రూ. 3,200 నగదు, 5 ద్విచక్ర వాహనాలు, 5సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో పరచినట్లు తెలిపారు.

ఎ.కొండాపురంలో చోరీ

పుట్లూరు : మండల పరిధిలోని ఎ.కొండాపురం గ్రామంలో ఓ కిరాణా షాపులో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. రూ. 30 వేల విలువ చేసే సిగరెట్లు, రూ. 10 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు వెంకటకృష్ణ వాపోయాడు.

అందరి సహకారంతో వర్శిటీని అభివృద్ధి చేశా

జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన

జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగ జనార్ధనను సన్మానిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-అనంతపురం

మూడేళ్లలో అందరి సహకారంతో యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేశానని అనంతపురం జేఎన్టీ యూ ఉపకులపతి ఆచార్య జి.రంగజనార్ధన పేర్కొన్నారు. విసి పదవీ కాలం ముగిసిన సందర్భంగా బుధవారం వర్శిటీలోని ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపకులపతిని రెక్టార్ ఆచార్య ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విభాగాల అధిపతులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. విసి మాట్లాడుతూ తనకు ప్రతి ఉద్యోగి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ మూడేళ్లలో యూనివర్శిటీని అభివృద్ధి చేశానని తెలిపారు. జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల 75 సంవత్సరాల వార్షికోత్సవాన్ని నిర్వహించడం ఈ కళాశాల విద్యార్థిగా గొప్ప అనుభూతి అన్నారు. రెక్టార్ ఆచార్య ఎం.విజయకుమార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్‌బిఎ గుర్తింపు రావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. జాతీయ స్థాయి ర్యాకింగ్‌లో మంచి ర్యాంక్ రావడానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, వర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత, ఆచార్య ఇ.కేశవరెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య సి.శోభాబిందు. ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఎ.సురేష్‌బాబు, ఆచార్య బి.ఈశ్వర్‌రెడ్డి, ఆచార్య ఎన్.విశాలి, ఆచార్య వి.చిత్ర, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఇ.అరుణకాంతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య బి.చంద్రమోహన్‌రెడ్డి, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, బోధన, బోధనేతర, అవుట్ సోర్సింగ్, అడహక్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఇ.అరుణకాంతి ఆధ్వర్యంలో విసి రంగ జనార్ధనను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఒడిలు డాక్టర్ జి.మమత, డాక్టర్ కె.ఎఫ్.భారతి, డాక్టర్ ఎం.రామ శేఖర్‌రెడ్డి, డాక్టర్ కె.కళ్యాణిరాధ, డాక్టర్ ఎ.శైలాకుమారి, డాక్టర్ బి.దిలీప్‌కుమార్, బి.అజిత, బోధన, బోధనేతర, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ఆడిటోరియంలో టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విసి జి.రంగ జనార్ధనను సన్మానించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ టి.నా రాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.జయలక్ష్మి, సెక్రటరీ డాక్టర్ ఎస్.శారద, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఎపి.శివకుమార్, ట్రెజరర్ డాక్టర్ డి.విష్ణువర్ధన్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక కమిషనర్‌గా మేఘస్వరూప్ బాధ్యతల స్వీకరణ

నగరపాలిక కమిషనర్ మేఘస్వరూప్‌కు పూలబొకే అందజేస్తున్న సిఐటియు నాయకులు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా మేఘ స్వరూప్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్ రెడ్డి, అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, వివిధ విభాగాల సిబ్బంది నూతన కమిషనర్‌ను కలిసి పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.

కమిషనర్‌కు సిఐటియు వినతి

ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ నూతన కమిషనర్ మేఘస్వరూప్‌ను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలు, బకాయిలు సకాలంలో అందించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. స్పందించిన కమిషనర్ 10 రోజుల తర్వాత సిఐటియు నాయకత్వంతో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, సిఐటియు పట్టణ కమిటీ కార్యదర్శి వెంకటనారాయణ, సిఐటియు ఉపాధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, తిరుమలేశు, మహిళా కన్వీనర్లు లక్ష్మీ నరస మ్మ, మంత్రి వరలక్ష్మి, నల్లప్ప, ఇంజినీరింగ్ సెక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయుడు, ఓబుళపతి, మురళి, పోతలయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆదినారాయణ, కమిటీ సభ్యులు గురు, ముత్తు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి : మాజీ ఎమ్మెల్యే విశ్వ

ప్రజాశక్తి-ఉరవకొండ

వజ్రకరూరులోని శ్రీజనార్ధన వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులకు సూచించారు. ఆలయం లో బుధవారం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా విశ్వ హాజరుకాగా ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా వెంకటేశ్వరరెడ్డి, ధర్మకర్తలుగా కురాకుల సరోజమ్మ, చింతలాంపల్లి శ్రీరాములు, రాజోల ఓబుళపతి, రమావత్‌దేవమ్మ, మంగళ లక్ష్మీదేవి, కురుబ కళావతి, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా అర్చకులు నరసింహమూర్తి చేత దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రాణి, గ్రూపు టెంపుల్ ఇఒ అంగదాల కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుశీల రాణి, సర్పంచులు సోమశేఖర్‌రెడ్డి, మొనలిసా, జగదీష్, కమలమ్మ, నాయకులు డిష్ సురేష్, రవికాంత్ రెడ్డి, అంచనాల మధుసూదన్, మున్నా, బలరాముడు, ప్యాపిలి కిష్ట, చంద్రానాయక్, ఖాజాపీరా పాల్గొన్నారు.

డోనేకల్లులో గ్రామదేవతల ఊరుదేవర

ఉరవకొండ : విడపనకల్లు మండలం డోనేకల్ గ్రామంలో అంకాలమ్మ, సుంకులమ్మ దేవతల ఊరుదేవర కార్యక్రమాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు కుంభం నెత్తిన ఎత్తుకుని సమూహంగా వెళ్లి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఊరిదేవర మహోత్సవానికి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు, ఖోఖో క్రీడా సంఘం జిల్లా అధ్యక్షులు భీమ్‌రెడ్డితో పాటు ఎంపిపి కరణం పుష్పవతి భీమిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, హంపయ్య వేర్వేరుగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల తరలివచ్చారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, శంకరనారాయణ

రాబోయే ఎన్నికల్లో వైసిపికే పట్టం కట్టాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైసిపికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు కోరారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే స్థానిక చేనేత కాలనీలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే వైసిపి లక్ష్యమని, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా శంకర నారాయణను గెలిపించాలని కోరారు. అనంతరం కాలనీల్లో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారికి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు తాడిపత్రి మార్కెట్ యార్డు ఛైర్మన్ హరినాథ్‌రెడ్డి, గూడూరు సూర్యనారాయణరెడ్డి, శరభరెడ్డి, వెంకటస్వామిగౌడ్, శేషానందరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, రంగస్వామి యాదవ్, బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

రైతులకు సేఫ్టీ కిట్లు పంపిణీ

ఉరవకొండ : భారత్ సర్టిస్ అగ్రి సైన్స్ లిమిటెడ్ సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధి నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో బుధవారం వజ్రకరూరు మండలం చాబాల ఆదర్శ రైతులు ధనుంజయ, వన్నూరుస్వామి, విడపనకల్లు మండలం ఉండబండ గ్రామ ఆదర్శ రైతు సురేష్‌కు రక్షణ కవచ కిట్లు అందజేశారు. నాగమల్లి ఓబులేసు మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు పంట పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో రక్షణ దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కు, కళ్లకు రక్షణ కవచాలు ధరించాలన్నారు. జాగ్రత్తలను వివరించారు.

జెఎన్‌టియు అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర కీలకం

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

జేఎన్టీయూ అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర చాలా కీలకం అని ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన పేర్కొన్నారు. ఆప్కాస్ పరిధిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యాలయాన్ని ఉపకులపతి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విసి మాట్లాడుతూ ఉద్యోగులు ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో పని చేయాలన్నారు. అనంతరం విసికి అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగు లు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. కార్యక్రమం లో జేఎన్టీయూ ఆప్కాస్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ శిరీష్‌రెడ్డి, సెక్రటరీ డి.వెంకటరాముడు, ట్రెజరర్ డి.రహంతుల్లా, వైస్-ప్రెసిడెంట్ ఎం.క్రిష్టయ్య, జాయింట్ సెక్రటరీ ఎ.సాయినాథ్, కన్వీనర్ జి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎం.వెంకటరాముడు, మధుసూ దన్‌రెడ్డి, పవన్‌కుమార్, రవిశంకర్, శశికళ, లక్ష్మీదేవి, సంజీవరెడ్డి, రేష్మ భాను, నగ భాస్కరరావు, ప్రభాకర్ నాయక్, కృష్ణ ప్రసాద్, మహమ్మద్ రఫీ, బాలక్రిష్ణ, హరికృష్ణ, ఉద్యోగులు జగన్మోహన్‌రెడ్డి, హర్షవర్ధన్, వీరేశ్‌కుమార్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, రాఘవేంద్ర, రవిశంకర్‌రెడ్డి, జక్క కళ్యాణ్, అనిత, మమత, పద్మా వతి, ప్రతాప్, కోటి రఘునాథ్, సరస్వతి పాల్గొన్నారు.

టిడిపిని ఆశీర్వదించండి

మిడుతూరు నుంచి జెసి సోదరుల బస్సుయాత్ర

పెద్దవడుగూరులో మహిళలతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి- పెద్దవడుగూరు

రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆశీర్వదించి గెలిపించాలని మాజీ ఎంపి జెసి.దివాకరరెడ్డి, జెసి ప్రభాకరరెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ముందస్తుగా జెసి సోదరులు మండల వ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం వారు మండల పరిధిలోని మిడుతూరులో బస్సుయాత్రను ప్రారంభించి ప్రజలకు అభివాదం చేశారు. వారు మాట్లాడు తూ రైతులకు సాగునీటిని విడుదల చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. టిడిపి మేనిఫెస్టోతో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. బస్సు యాత్ర మండల వ్యాప్తంగా 13 రోజులు జరగనుంది. మిడుతూరులో బస్సుయాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు ఆయన లక్షుంపల్లి, పెద్దవడుగూరు గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానుల తో కలిసి భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు చవ్వాగోపాల్‌రెడ్డి, రామ్‌నాథ్, కమలమ్మ, మండల నాయకులు కొండూరు కేశవరెడ్డి, ఆవులంపల్లి కేశవరెడ్డి, బాలిరెడ్డి, గంగరాజు, చిన్నవడుగూరు దివాకరరెడ్డి, చిరంజీవులు, నాగన్న, నారాయణస్వామి, రమేష్‌యాదవ్, ప్రసాద్ యాదవ్, తిలక్‌రెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో భారీ ర్యాలీ

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పెద్దవడుగూరులో టిడిపి, జనసేన శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లక్షుంపల్లి నుంచి ప్రారంభం కాగా పెద్దవడుగూరులో టిడిపి శ్రేణులు ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి ర్యాలీకి స్వాగతం పలికారు. ర్యాలీలో జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీలో మండలంలోని కార్యకర్తలే కాకుండా ఇతర మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మిడుతూరు నుంచి ప్రారంభించే బస్సుయాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమంలో రవిశేఖర్‌రెడ్డి, నాగన్న, ఓబులేసు, ప్రభాకర్, సుంకిరెడ్డి, పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

పోలీసులకు వినతి పత్రం అందజేస్తున్న తాగునీటి కార్మికులు

ప్రజాశక్తి-ఉరవకొండ

శ్రీరామిరెడ్డి వాటర్ వర్క్స్ కార్మికులను కులం పేరుతో దూషించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ, ఇఇ, డిఇతో పాటు కణేకల్లు మండలం సొల్లాపురం గ్రామ సర్పంచి భాస్కర్‌రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కార్మిక సంఘాల నాయకులు, సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ 5 నెలలుగా వేతనాలు అందకపోవడంతో శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులపై అధికారపార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి అక్రమ కేసులు పెట్టడం పోలీసుల చేతకానితనానికి నిదర్శనం అన్నారు. సర్పంచి భాస్కర్‌రెడ్డి పిఎబిఆర్ డ్యాం వద్దకు చేరుకుని మోటార్లు రన్ చేయడంతో అధిక లోడ్ వల్ల తాగునీటి పైపులు పగిలిపోతే బాధ్యుడిని వదిలి కార్మికులపై కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై కేసులు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాము, ప్రకాష్, లోకేష్, అశోక్, అంజి, మల్లేష్, వన్నూరుస్వామి, గంగాధర్, లింగప్ప, అమరేష్, నగేష్, వంశీ, లక్ష్మీనారాయణ, సూరి, నగేష్‌బాబు, గిరిస్వామి, వీరాంజనేయులు, రాజశేఖర్, మల్లికార్జున, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.